News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :214 | ఖమ్మం | ఆదివారం సెప్టెంబర్ 14, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఐజ్వాల్‌కు రైలు వచ్చేసింది..

### చారిత్రాత్మక ప్రాజెక్టును ప్రారంభించిన మోదీ

- మిజోరంలో కీలకమైన బైరబీ-సైరంగ్ రైల్వే లైన్‌ను ప్రారంభించిన ప్రధాని
- రాష్ట్రంలో రూ.9,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం
- దేశ రైల్వే మ్యాప్‌పైకి చేరిన నాలుగో ఈశాన్య రాజధానిగా ఐజ్వాల్
- ఢిల్లీ, కోల్‌కతా, గువాహటిలకు మూడు కొత్త రైలు సర్వీసుల ప్రారంభం
- రైల్వే లైన్ నిర్మాణానికి రూ.8,070 కోట్ల ఖర్చు
- పలు రహదారులు, వంతెన, ఎల్‌పీజీ ప్లాంట్‌కు ప్రధాని శంకుస్థాపన



ఈశాన్య రాష్ట్రమైన మిజోరం అభివృద్ధిలో ఒక కొత్త అధ్యా యం మొదలైంది. రాష్ట్ర రాజధాని ఐజ్వాల్‌ను దేశం లోని ఇతర ప్రాంతాలతో అనుసంధానించే అత్యంత కీలకమైన బైరబీ–సైరంగ్ రైల్వే లైన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించారు. ఈ చారిత్రాత్మక పర్యటనలో భాగంగా ఆయన రాష్ట్రవ్యాప్తంగా రూ.9,000 కోట్లకు పైగా విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దీంతో, గువాహటి, అగర్తల, ఇటానగర్ తర్వాత రైలు మార్గంతో అనుసంధానమైన నాలుగో ఈశాన్య రాజధానిగా ఐజ్వాల్ నిలిచింది.51.38 కిలోమీటర్ల పొడవైన ఈ రైల్వే ప్రాజెక్టు

వివరాలు 2లో..

## కృష్ణా నది నీటి వాటాలో చుక్కనీరు వదులుకోం



- ఏపీ అక్రమ తరలింపును ఆధారాలతో సహా కృష్ణా ట్రైబ్యునల్ ముందుంచాలి: రేవంత్ రెడ్డి
- కృష్ణా జలాల్లో న్యాయమైన వాటాను సాధించి తీరాలన్న ముఖ్యమంత్రి
- రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు బలమైన వాదనలు వినిపించాలని వ్యాఖ్య
- నీటి వాటాను సాధించడంలో కేసీఆర్ విఫలమయ్యారని ఆరోపణ

వివరాలు 2లో..



## ఏదో అదృష్టం వల్ల ఎమ్మెల్యే అయ్యారు

### సొంత పార్టీ ఎమ్మెల్యేకు కొండా సురేఖ కౌంటర్

- మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే నాయిని మధ్య ముదురుతున్న విభేదాలు
- నాయిని రాజేందర్ రెడ్డి అదృష్టంతోనే ఎమ్మెల్యే అయ్యారన్న కొండా సురేఖ
- ఇద్దరు సభ్యులను నియమించే అధికారం కూడా లేదా అని సురేఖ ప్రశ్న
- రాజకీయంగా నాయిని తనకంటే చిన్నవాడని వ్యాఖ్య

వరంగల్ జిల్లా రాజకీయాలు మరోమారు వేడెక్కా యి. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మధ్య నెలకొన్న విభేదాలు బహిర్గతమయ్యాయి. నాయిని రాజేందర్ రెడ్డి కేవలం అదృష్టం వల్లే ఎమ్మెల్యేగా

వివరాలు 2లో..




## ఆబ్కారీకి ఆయుధాలు!

### ప్రజల ప్రాణాలే ముఖ్యం

గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం
మూతపడ్డ రైస్ మిల్లులపై నిఘా పెట్టండి
నల్లబెల్లాన్ని సేంద్రియ ఎరువుల తయారీకి ఇవ్వాలె
ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

అవసరమైతే ఎక్సైజ్ శాఖకు ఆయుధాలిస్తామన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు . తమకు ప్రజల ప్రాణాలే ముఖ్యమని.. గంజాయి ,డ్రగ్స్, నాటుసారా వంటి నేరాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి జూపల్లి ఇవాళ( సెప్టెంబర్ 13న) రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా.. నల్లబెల్లం తయారీ, అమ్మకాలు,వినియోగంపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని అధికారులను ఆదేశించారు మంత్రి. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ పట్టుకున్నప్పుడు ధ్వంసం చేయొద్దని సూచించారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ వినియోగించే అవకాశాలు పరిశీలించాలని చెప్పారు. గంజాయితో పాటు సింథటిక్ డ్రగ్స్ తయారీ, అమ్మకాలు,రవాణాపై ఫోకస్ పెట్టాలని ఆదేశించారు మంత్రి జూపల్లి. నిబంధనలకు విరుద్ధంగా నిడచే పరిశ్రమల్లో తనిఖీలు చేయాలని సూచించారు జూపల్లి. తాటి ,ఈత చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించాలని చెప్పారు.ఫాంహౌస్ లపై కూడా ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు జూపల్లి. ఒకే లైసెన్స్ పై ఎక్కువ బార్లు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని చెప్పారు.

## కాళేశ్వరంపై విచారణ అందుకే ఆగింది..

### టీపీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు

- ఎమ్మెల్యేల ఫిరాయింపు అంశంపై స్పందించిన మహేశ్ కుమార్ గౌడ్
- ఇది స్పీకర్ పరిధిలోని అంశమన్న టీపీసీసీ చీఫ్
- బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు మానసికంగా ఒక్కటయ్యాయని విమర్శ
- బీజేపీ పెద్దల దగ్గర కేసీఆర్ మోకరిల్లారన్న మహేశ్ కుమార్ గౌడ్



ఎమ్మెల్యేల ఫిరాయింపు అనేది స్పీకర్ పరిధిలోని అంశమని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచి కాంగ్రెస్‌లో చేరిన పది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలన్న బీఆర్ఎస్ డిమాండ్‌పై ఆయన స్పందిస్తూ, ఈ విషయాన్ని స్పీకర్ చూసుకుంటారని పేర్కొన్నారు.గాంధీ భవన్‌లో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ స్థాయి విస్తృత సమావేశంలో

వివరాలు 2లో..

## ఆ ముగ్గురు దోచుకున్న సొమ్ము కోసం లొల్లి పెట్టుకుంటున్నరు




తెలంగాణ ఖజానాను ఖాళీ చేసిన కేసీఆర్ కుటుంబం.. దోచుకున్న సొమ్ముకోసం లొల్లిపెట్టుకుంటున్నారని విమర్శించారు మంత్రి వివేక్ వెంకటస్వామి. మంచిర్యాల జిల్లా భీమారం మండలం కేంద్రంలో 134 మందితో కూడిన నూతన ముదిరాజ్ మహిళా సంఘం ఏర్పాటు చేసిన

వివరాలు 2లో..

## స్కూల్లో డ్రగ్స్ తయారీ..

### ఎక్కడో కాదు హైదరాబాదులోనే!



- పాతబోయినపల్లిలో వెలుగుచూసిన ఘటన
- ప్రైవేటు పాఠశాల భవనంలో మత్తు పదార్థాల తయారీ
- ముగ్గురు నిందితులు అరెస్టు
- 1 కోటి విలువైన 7 కిలోల అల్ప్రాజోలం, రూ.20 లక్షల నగదు స్వాధీనం

వివరాలు 2లో..

హైదరాబాద్ మహానగరంలోని పాతబోయిన్‌పల్లిలో ఓ ప్రైవేటు పాఠశాల తరగతి గదుల్లో మత్తు పదార్థాల తయారీ కేంద్రం బయటపడటం సంచలనంగా మారింది. విద్యాబుద్ధులు నేర్పే పవిత్ర స్థలంలోనే చట్టవిరుద్ధంగా అల్ప్రాజోలం అనే మత్తుమందును తయారు చేస్తుండటం పోలీసులను, ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటన స్థానికంగా ఉన్న మేధా ప్రైవేట్ పాఠశాలలో



## పోలీసుల ఎదుట లొంగిపోయిన మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు సుజాతక్క

మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు సుజాతక్క పోలీసుల ఎదుట లొంగిపోయారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబెర్ గా ఉన్న సుజాతక్క శనివారం, ( సెప్టెంబర్ 13 ) పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు సమాచారం. గద్వాలకు చెందిన సుజాతక్క అలియాస్ పోతుల కల్పన.. 1984లో కిషన్‌జీని వివాహం చేసుకున్నారు. సుజాతక్క మొత్తం 106 కేసుల్లో నిందితురాలిగా

వివరాలు 2లో..

## కబ్జాదారులకు హైడ్రా షాక్

### రూ.500 కోట్ల ప్రభుత్వ భూమి స్వాధీనం




- శంషాబాద్‌లో రూ.500 కోట్ల విలువైన 12 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- ఇంటర్మీడియట్ బోర్డుకు కేటాయించిన స్థలాన్ని ఆక్రమించిన కబ్జాదారులు
- స్థానికులు, బోర్డు అధికారుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన హైడ్రా
- శంషాబాద్‌లో పైగా భూములు లేవని తేల్చిన రెవెన్యూ అధికారుల విచారణ
- ఆలయం, మసీదు మినహాయించి అక్రమ నిర్మాణాలను తొలగించిన అధికారులు
- ప్రభుత్వ భూమిగా నిర్ధారిస్తూ హైడ్రా బోర్డు ఏర్పాటు

వివరాలు 2లో..

## అసత్య ప్రచారం ఆపండి

### జగన్ కు మంత్రి సత్యకుమార్ లేఖ

- మెడికల్ కాలేజీల పీపీపీ విధానంపై దుష్ప్రచారం ఆపాలని డిమాండ్
- 17 కాలేజీల పేరుతో వైసీపీ ప్రభుత్వం అబద్ధాలు చెప్తోందని ఆరోపణ
- రూ. 8,480 కోట్ల ప్రతిపాదనలకు, చెల్లించింది రూ. 1,451 కోట్లేనని వెల్లడి

వివరాలు 2లో..



# పోలీసుల ఎదుట లొంగిపోయిన మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు సుజాతక్క

- మొదటి పేజి తరువాయి

ఉన్నారు. సుజాతతో పాటు మరికొంతమంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు సమాచారం. గద్వాల ప్రాంతానికి చెందిన సుజాతక్క మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీలో ఉన్న ఏకైక మహిళా నాయకురాలు కావడం గమనార్హం.2011లో పశ్చిమ బెంగాల్ లో జరిగిన ఎన్కౌంటర్ లో మృతి చెందిన మావోయిస్టు అగ్రనేత కిషన్ జీ భార్య సుజాతక్క. ప్రస్తుతం ఛత్తీస్ గఢ్ సౌత్ ప్రాంతానికి సబ్ జోనల్ బ్యూరో ఇంఛార్జిగా ఉన్నారు సుజాతక్క.సుజాతక్కపై రూ. కోటి రివార్డ్ ఉన్నట్లు సమాచారం. మొత్తం 106 కేసుల్లో నిందితురాలిగా ఉన్న సుజాతక్కతో పాటు మరికొంతమంది మావోయిస్టులు కూడా పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు డీజీపీ జితేందర్ రెడ్డి ఇవాళ మధ్యాహ్నం వెల్లడిస్తారని సమాచారం.

# అసత్య ప్రచారం ఆపండి

ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీల ఏర్పాటుకు సంబంధించి పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంపై జరుగుతున్న ప్రచారంపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించారు. ఈ విషయంపై మాజీ ముఖ్యమంత్రి జగన్ కు ఆయన ఈరోజు ఒక లేఖ రాశారు. పీపీపీ విధానాన్ని ప్రైవేటీకరణగా చిత్రీకరిస్తూ వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాన్ని తక్షణమే ఆపాలని ఆయన ఆ లేఖలో డిమాండ్ చేశారు.పీపీపీ విధానానికి, ప్రైవేటీకరణకు మధ్య చాలా వ్యత్యాసం ఉందని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ వైఫల్యాలను పునరావృతం చేయకూడదన్న ఉద్దేశంతోనే తమ ప్రభుత్వం పీపీపీ విధానాన్ని ఎంచుకుందని తెలిపారు. "మీరు చేయలేని పనుల గురించి కూడా గొప్పలు చెప్పుకోవడం దారుణం. ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి, మెడికల్ కాలేజీలపై తప్పుడు ప్రచారానికి స్వస్తి పలకాలి" అని వ్యాఖ్యానించారు.గత వైసీపీ ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలు నిర్మించామని చెప్పుకోవడం పూర్తిగా అవాస్తవమని సత్యకుమార్ ఆరోపించారు. రూ. 8,480 కోట్ల అంచనాలతో 17 కాలేజీలను ప్రతిపాదించినా, కేవలం రూ. 1,451 కోట్ల విలువైన బిల్లులు మాత్రమే చెల్లించారని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, వైసీపీ హయాంలో నిర్మించిన కాలేజీల్లో కనీసం అడ్మిషన్లు కూడా సాధించలేకపోయారని విమర్శించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్ల ప్రక్రియపై దృష్టి సారించిందని మంత్రి వివరించారు. ఈ అంశంపై తాను ఇచ్చిన వివరణకు జగన్ స్పందించాలని ఆయన సవాల్ విసిరారు.

# అధికారం కోసమే రాజధానిపై జగన్ యూటర్న్

ఆంధ్రప్రదేశ్ రాజధాని అంశం మరోసారి రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. కేవలం అధికారాన్ని తిరిగి దక్కించుకోవడం కోసమే వైసీపీ అధినేత జగన్ రాజధానిపై తన వైఖరిని మార్చుకుంటున్నారని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగురు నారాయణ తీవ్రస్థాయిలో విమర్శించారు. అమరావతి రాజధాని అంశం సాధ్యం కాదని... విజయవాడ-గుంటూరు మధ్యలో రాజధాని కట్టాలలని వైసీపీ సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొనడం తెలిసిందే. ఈసారి జగన్ అధికారంలోకి వస్తే విశాఖ నుంచి కాకుండా తాడేపల్లి నుంచే పాలన సాగిస్తారని కూడా సజ్జల వ్యాఖ్యానించారు. రాజధానిపై సజ్జల చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో, శుక్రవారం విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి నారాయణ స్పందించారు.

గతంలో అసెంబ్లీ సాక్షిగా అమరావతికి మద్దతు తెలిపిన జగన్, ఆ తర్వాత పూర్తిగా మాట మార్చారని నారాయణ గుర్తుచేశారు. "రాజధాని నిర్మాణానికి 30 వేల ఎకరాలు అవసరమని అసెంబ్లీలో స్వయంగా చెప్పిన వ్యక్తి జగన్. అప్పుడు చేతులెత్తి మద్దతు తెలిపి, అధికారం చేపట్టాక మూడు రాజధానుల పేరుతో ఒక పొలిటికల్ గేమ్ మొదలుపెట్టారు. ఇప్పుడు మళ్లీ అధికారం కోసం అమరావతి రాగం అందుకోవడం ప్రజలను మోసం చేయడమే అవుతుంది. ఇలాంటి రాజకీయాలు చేయడం సరైన పద్ధతి కాదు" అని ఆయన హితవు పలికారు.అమరావతి భౌగోళికంగా రాష్ట్రానికి అత్యంత అనుకూలమైన ప్రాంతమని మంత్రి నారాయణ వివరించారు. "విశాఖపట్నం, అనంతపురం, శ్రీకాకుళం వంటి సుదూర ప్రాంతాలకు కూడా అమరావతి రాష్ట్రానికి మధ్యలో ఉంటుంది. ఇక్కడికి రైల్వే, పోర్టులు, విమానాశ్రయాలు వంటి అన్ని రకాల రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ప్రజాభిప్రాయాన్ని గౌరవించి ఏ పార్టీ అయినా నిర్ణయాలు తీసుకోవాలి" అని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యలపై నారాయణ మాట్లాడుతూ, "సజ్జల పార్టీలో సీనియర్ నేత కాబట్టి ఆయన మాటలను పార్టీ అధికారిక అభిప్రాయంగానే

పరిగణించాలి. నేను మంత్రిగా మాట్లాడితే అది ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్టే భావిస్తారు. అదేవిధంగా, సజ్జల వ్యాఖ్యలు కూడా వైసీపీ అంతర్గత ఆలోచనలకు ప్రతిబింబం" అని అన్నారు. గదిలో నలుగురైదుగురు వ్యక్తులు ఇచ్చే సలహాలు పాటిస్తూ ప్రజలను గందరగోళానికి గురిచేయడం సరికాదని సూచించారు. "ఇలాంటి వైఖరితో ముందుకెళితే భవిష్యత్తులో వైసీపీకి ఇప్పుడున్న 11 సీట్లు కూడా దక్కడం కష్టమవుతుంది. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు" అని నారాయణ హెచ్చరించారు.

# స్కూల్లో డ్రగ్స్ తయారీ..

మొదటి పేజీ తరువాయి

చోటుచేసుకుంది. పాఠశాల రెండో అంతస్తులో అక్రమంగా మత్తు పదార్థాల తయారీ జరుగుతోందన్న సమాచారంతో ఈగల్ బృందం పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించి, రహస్యంగా కొనసాగుతున్న ఈ వ్యవహారాన్ని వెలుగులోకి తెచ్చారు.

**దాడిలో వెలుగుచూసిన షాకింగ్ నిజాలు:**

పాఠశాల నిర్వాహకుడైన జయప్రకాశ్ గౌడ్ రెండు గదుల్లో అల్ప్రాజోలం తయారీ యంత్రాలు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున మత్తు పదార్థాలు తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. రసాయన దుకాణాల నుంచి ముడి సరుకులు తెచ్చి, 6-7 దశల్లో ప్రాసెస్ చేసి మత్తు మందు తయారు చేస్తున్నట్టు విచారణలో తేలింది.

ఉదయం పాఠశాల తరగతులు జరుగుతుండగానే, అదే సమయంలో పై అంతస్తులో ఈ దందా సాగుతోంది. స్థానికులకు ఎటువంటి అనుమానం రాకుండా పాఠశాలను అడ్డుగా ఉపయోగించుకున్నాడు.

**పోలీసుల సోదాల్లో స్వాధీనం:**

సోదాల అనంతరం ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి నుంచి రూ. 20 లక్షల నగదు, దాదాపు రూ. కోటి విలువైన 7 కిలోల అల్ప్రాజోలం స్వాధీనం చేసుకున్నారు.

**విద్యార్థుల భద్రతపై ఆందోళన:**

ప్రస్తుతం పాఠశాలలో పదో తరగతి వరకు విద్య కొనసాగుతోంది. ఈ ఘటన వెలుగులోకి రావడంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తమ పిల్లలు చదువుకునే చోటే మత్తు పదార్థాల తయారీ జరుగుతుండటంతో ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఉన్నారు.

**తదుపరి విచారణ:**

ఈ కేసును అన్ని కోణాల్లో విచారిస్తున్న ఈగల్ బృందం.. నిందితులు అల్ప్రాజోలంతో పాటు మరిన్ని మత్తు పదార్థాల తయారీలో కూడా భాగమై ఉండవచ్చన్న అనుమానంతో దర్యాప్తు కొనసాగిస్తోంది.

# కబ్జాదారులకు హైడ్రా షాక్ :రూ.500 కోట్ల ప్రభుత్వ భూమి స్వాధీనం

ప్రభుత్వ భూముల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించిన తెలంగాణ ప్రభుత్వం, కబ్జాదారులకు గట్టి హెచ్చరికలు జారీ చేసింది. తాజాగా, రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం చేపట్టిన ఈ ఆపరేషన్‌లో సుమారు రూ.500 కోట్ల విలువైన 12 ఎకరాల స్థలాన్ని కబ్జాదారుల చెర నుంచి విడిపించారు.శంషాబాద్ మండలం, శాతంరాయ్ గ్రామంలోని సర్వే నంబర్ 17లో ఉన్న ఈ 12 ఎకరాల భూమిని ప్రభుత్వం 2011లో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డుకు కేటాయించింది. అయితే, కొంతకాలంగా ఈ స్థలంపై కన్నేసిన ఒక స్థానిక నాయకుడు, అనీష్ కన్స్ట్రక్షన్స్ అనే సంస్థ ద్వారా ఆక్రమణకు పాల్పడ్డారు. స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించి, లోపల షెడ్లు వేసి తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ భూమిని అసఫ్ జాహీ పైగా కుటుంబ వారసుల నుంచి కొనుగోలు చేశామని చెబుతూ బోర్డులు కూడా ఏర్పాటు చేశారు.అక్రమ నిర్మాణాలు ఊపందుకోవడంతో, ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు, స్థానిక ప్రజలు ఫొటోలతో సహా హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో హైడ్రా అధికారులు వెంటనే రంగంలోకి దిగి, స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఈ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. శంషాబాద్ మండల పరిధిలో పైగా కుటుంబాలకు చెందిన భూములే లేవని రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు. వేరే ప్రాంతంలోని రికార్డులను చూపిస్తూ కబ్జాకు పాల్పడినట్లు తేలింది.

సమగ్ర ఆధారాలను పరిశీలించి, అది ప్రభుత్వ భూమి అని నిర్ధారించుకున్న తర్వాత హైడ్రా అధికారులు ఆక్రమణల తొలగింపు ప్రక్రియను ప్రారంభించారు. జేసీబీల సహాయంతో ప్రహరీ గోడను, షెడ్లను కూల్చివేశారు. అయితే, ఆ స్థలంలోని ఎకరం పరిధిలో ఉన్న కొన్ని నివాసాలు, ఒక ఆలయం, మసీదుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మిగిలిన భూమిని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఆ స్థలంలో "ఈ భూమి ప్రభుత్వానికి చెందినది" అని పేర్కొంటూ హైడ్రా హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసింది.

# కృష్ణా నది నీటి వాటాలో చుక్కనీరు వదులుకోం

కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించి తీరాలని సీఎం రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులను, ఇరిగేషన్? ఇంజనీరింగ్? అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణా నదిలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే.. తెలంగాణాకు చెందాల్సిన నీటివాటాలో ఒక చుక్క నీరు కుడా వదులుకునేది లేదని స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 904 టీఎంసీల నీటి వాటాను సాధించుకునేందుకు పట్టుబట్టాలన్నారు. అందుకు అవసరమైన ఆధారాలన్నీ వెంటనే సిద్ధం చేసి న్యాయ నిపుణులకు అందించాలని అధికారులను ఆదేశించారు.సెప్టెంబర్ 23, 24, 25 తేదీల్లో ఢిల్లీలో కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తెలంగాణ తుది వాదనలు వినిపించాల్సిఉంది. తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించాలని సీఎం రేవంత్ అధికారుల ను ఆదేశించారు. ఉత్తమ్? కుమార్? రెడ్డి ఢిల్లీకి వెళ్లి స్వయంగా ఈ విచారణలో పాల్గొంటారని రేవంత్ తెలిపారు.ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు కృష్ణా నదిపై ఉన్న ప్రాజె క్టులు, నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టులు, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్? ముందు ఉంచాలని సీఎం రేవంత్ చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన జీవోలు, మెమోలు, డాక్యుమెంట్లు అన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఉన్న ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్?కు అందించాలని సూచించారు.

గత ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన నీటి వాటాలను సాధించకపోగా ఆంధ్రప్రదేశ్ కు 512 టీఎంసీలు కట్టబెట్టి, 299 టీఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని రేవంత్ అన్నారు. గత ప్రభుత్వం 299 టీఎంసీల వాటాకు ఒప్పుకున్న విషయాన్ని ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ట్రిబ్యునల్? ముందుకు తెచ్చిందని న్యాయ నిపుణులు సీఎంకు వివరించారు. గత ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైందన్నారు. కృష్ణా నదిపై తలపెట్టిన పాలమూరు - రంగారెడ్డి నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నింటినీ పెండింగ్?లో పెట్టిందన్నారు. నీటి వాటాల విషయంలో తీరని అన్యాయం చేసిందన్నారు. దిగువ రాష్ట్రాల హక్కులతో పాటు నదీ వాటాల పంపిణీ న్యాయ సూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి కృష్ణాలో 904 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉందని, అందుకు అనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలని రేవంత్ స్పష్టం చేశారు. శ్రీశైలం రిజర్వాయర్ నిండకముందే, పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్? స్కీమ్? ద్వారా రోజుకు పది టీఎంసీల నీటిని ఏపీ మళ్లిస్తుందని, ఇతర బేసిన్లకు తరలించుకుపోతోందని అన్నారు. ఎక్కడపడితే అక్కడ కాల్వల సామర్థ్యం పెంచుకోవటంతో పాటు పట్టిసీమ, పులిచింతల, చింతలపాడు వరకు ఏపీ అక్రమంగా నీటిని తరలిస్తున్న అంశాలన్నీ ఆధారాలతో సహా ట్రిబ్యునల్?కు నివేదించాలని, అందుకు సన్నద్ధంగా ఉండాలని రేవంత్ అధికారులను ఆదేశించారు.

కృష్ణా నీటిని ఏపీ అక్రమంగా మళ్లించటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్ తో పాటు పులిచింతల వద్ద ఉన్న జల విద్యుత్తు ప్రాజెక్టులు మూత పడే ప్రమాదం ముంచుకు వచ్చిందన్నారు. తక్కువ ఖర్చుతో ఉత్పత్తయ్యే జల విద్యుత్తు ఉత్పత్తికి విఘాతం కలుగుతోందన్నారు. ఈ విషయాలన్నీ ట్రిబ్యునల్? ఎదుట వాదనలుగా వినిపించాలని రేవంత్ ఆదేశించారు.సాగునీటి, తాగునీటి అవసరాలతో పాటు మెట్ట ప్రాంతం, కరువు ప్రాంతమైన ఉమ్మడి మహబూబ్?నగర్?, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు కృష్ణా జలాలు తప్ప గత్యంతరం లేదనే విషయాన్ని ట్రిబ్యునల్ దృష్టికి తీసుకువెళ్లాలని చెప్పారు. ఇప్పటి వరకు తెలంగాణా ప్రాంతంలో తలపెట్టిన ప్రాజెక్టులు పూర్తి చేయక పోవడం వల్లనే కృష్ణా జలాశయాలను తెలంగాణా వినియోగించుకోలేకపోయిందని గుర్తు చేయాలన్నారు.

తెలంగాణ తరపున వాదనలను వినిపించేందుకు ఇదే సరైన అవకాశమని రేవంత్ అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంతో పాటు, కృష్ణా నదీ జలాల్లో రావాల్సిన వాటాల భవిష్యత్తును దిశానిర్దేశం చేసే వాదనలు కావటంతో ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లో జారవిడుచుకోవద్దని సీఎం రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులకు సూచించారు.

# వైషమ్యాలు సృష్టించే వారి ఉచ్చులో పడొద్దు

మొదటి పేజీ తరువాయి

రీతిలో మాట్లాడేవారిని న్యాయ సంహిత ప్రకారం చట్టం ముందు నిలపాలన్నారు.

కులాలు, మతాల మధ్య విభేదాలు తీసుకు వచ్చే విధంగా ప్రవర్తించే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేయాల్సి ఉందంటూ పార్టీ శ్రేణులకు ఆయన స్పష్టం చేశారు. ఈ దిశగా ముందుకెళ్లాలని జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలతో పాటు, కూటమి లోని నేతలకు సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. సోషల్ మీడియా, యూట్యూబ్ చానెల్స్, విశ్లేషకుల ముసుగులో రెచ్చగొట్టే వారిని, అభ్యంతరకర రీతిలో మాట్లాడే వారినీ భారత న్యాయ సంహిత ప్రకారం చట్టం ముందు నిలపాలని పేర్కొన్నారు. వీరి వెనుక ఉండి వ్యవస్థీకృతంగా రెచ్చగొట్టి కుట్రలు చేసే వారి పై ఫిర్యాదులు చేసి కేసులు నమోదు చేయించాలన్నారు. వ్యవస్థీకృతంగా రెచ్చగొట్టి కుట్రలు చేసే వారి పైనా ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయించాలని పార్టీ కేడర్‌కు ఆయన సూచించారు. అయితే మచిలీపట్నం వివాదం పై అంతర్గత విచారణ జరపాలంటూ ఇప్పటికే పార్టీలోని నేతలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చానని వెల్లడించారు. ఈ ఘటనలో పాలు పంచుకున్న వారికీ నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని ఆదేశించినట్లు వివరించారు.ఖ

# రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఆ 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి

- మొదటి పేజి తరువాయి

ఆయన నిజంగా మగాడైతే ఆ పది మంది ఎమ్మెల్యేలతో వెంటనే రాజీనామా చేయించాలి. అప్పుడు ఎన్నికల్లో ప్రజలు ఎవరి పనితీరు బాగుందో నిర్ణయిస్తారు" అని అన్నారు. గతంలో ఎమ్మెల్యేలు పార్టీ మారితే రాళ్లతో కొట్టాలని చెప్పిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఆ మాటను ఎందుకు గుర్తుచేసుకోవడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు.గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. "అవసరమైతే రైలు కింద తలపెడతా కానీ కాంగ్రెస్‌లో చేరను అని చెప్పిన వ్యక్తి ఆయనే. ఇప్పుడు నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ మారాను అంటున్నారు. అది నిజంగా నియోజకవర్గ అభివృద్ధి కోసమా లేక ఆయన సొంత అభివృద్ధి కోసమా?" అని నిలదీశారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ పలు సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో 563 గ్రూప్-1 ఉద్యోగాలను ఒక్కొక్కటి రూ. 3 కోట్ల చొప్పున అమ్ముకున్నారని, దీని ద్వారా దాదాపు రూ.1,700 కోట్ల

అవినీతి జరిగిందని ఆరోపించారు. రైతులకు అందాల్సిన యూరియాను కాంగ్రెస్ నాయకులు బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని... రైతులు ఎండలో, వానలో యూరియా కోసం పడిగాపులు కాయాల్సి వస్తోందని ఆయన మండిపడ్డారు.

# ఆ ముగ్గురు దోచుకున్న సొమ్ము కోసం లొల్లి పెట్టుకుంటున్నరు

- మొదటి పేజి తరువాయి

సందర్భంగా మహిళలకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామిని శాలువాతో సత్కరించారు మహిళా సంఘం సభ్యులు. ఈ సందర్భంగా మాట్లాడిన వివేక్ వెంకటస్వామి..గత ప్రభుత్వ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు..కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. తెలంగాణ ఖజానాను ఖాళీ చేసిన కేసీఆర్ ఫ్యామిలో దోచుకున్న డబ్బు కోసం లొల్లి పెట్టుకుంటున్నారు. అన్నా, చెల్లి, బావ ముగ్గురు కొట్లాడుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మర్చిపోవద్దు..నిరుపేదల కోసం ఆలోచించే పార్టీ కాంగ్రెస్ పార్టీ. మీకు ఏ సమస్య వచ్చినా ఎల్లపుడూ అందుబాటులో ఉంటా. కాక స్పూర్తి తో ప్రజా సేవే చేసేందుకే నేను ఉన్నా.మహిళా సంఘాలు మహిళల ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడతాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.మహిళలందరికీ ప్రభుత్వం మంచి అవకాశం కల్పించింది. ముదిరాజ్ లకు సబ్సిడీ ద్వారా మత్స్యశాఖ వాహనాలు అందిస్తుంది.వాటిని సద్వినియోగం చేసుకోవాలి. ఏ పని అయినా క్రమ శిక్షణతో చేయాలి.అప్పుడే విజయం సాధించడం సాధ్యం అవుతుంది.మహిళలు బిజినెస్ లో రోల్ మోడల్ గా నిలవాలి.21 వేల కోట్లు మహిళా సంఘాలకు కేటాయించింది. నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తుంది. ఇళ్లు కట్టుకున్న దర్వాత ఇంట్లో కరెంట్ ఫ్రీ గా ఇస్తుంది. మహిళలకు ఫ్రీ బస్సు కల్పిస్తుంది. అని వివేక్ వెంకటస్వామి అన్నారు.

# ఏదో అదృష్టం వల్ల ఎమ్మెల్యే అయ్యారు

- మొదటి పేజి తరువాయి

గెలిచారని, రాజకీయంగా తన కంటే చాలా చిన్నవాడని కొండా సురేఖ వ్యాఖ్యానించారు.కొంతకాలంగా ఇద్దరు నేతల మధ్య అంతర్గతంగా కొనసాగుతున్న ప్రచ్ఛన్న యుద్ధం తాజాగా ధర్మకర్తల నియామకం విషయంలో తారస్థాయికి చేరింది. ఈ అంశంపై నాయిని రాజేందర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు స్పందించిన కొండా సురేఖ, ఆయనపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఒక మంత్రిగా తనకు కనీస ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఒకరిద్దరు ధర్మకర్తలను నియమించుకునే అధికారం కూడా నాకు లేదా?" అని ప్రశ్నించారు. భద్రకాళి ధర్మకర్తల అంశం

చాలాకాలంగా పెండింగ్‌లో ఉందని ఆమె అన్నారు. తాను చైర్మన్‌ను కూడా నియమించలేదని, కేవలం ఇద్దరు ధర్మకర్తలను మాత్రమే నియమించామని అన్నారు. ఆ ఇద్దరిని కూడా తన వారికి మాత్రమే ఇవ్వలేదని అన్నారు.

# ఐజ్వాల్‌కు రైలు వచ్చేసింది..

మొదటి పేజీ తరువాయి

ప్రారంభోత్సవం అనంతరం ప్రధాని మోదీ మూడు కొత్త రైళ్లను కూడా జెండా ఊపి ప్రారంభించారు. వీటిలో సైరంగ్-ఆనంద్ విహార్ (ఢిల్లీ) రాజధాని ఎక్స్‌ప్రెస్ (వారానికి ఒకసారి), కోల్‌కతా-సైరంగ్ ఎక్స్‌ప్రెస్ (వారానికి మూడుసార్లు), గువాహటి-సైరంగ్ ఎక్స్‌ప్రెస్ (రోజువారీ) ఉన్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా మిజోరంలో పర్యాటకం, వాణిజ్యం గణనీయంగా పుంజుకోవడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అధికారులు తెలిపారు.


ఈ సందర్భంగా రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టును రూ.8,070 కోట్ల వ్యయంతో పూర్తి చేశామని తెలిపారు. 45 సొరంగాలు, 55 ప్రధాన వంతెనలతో ఈ మార్గం నిర్మాణం అత్యంత సవాలుగా సాగిందని ఆయన వివరించారు. 2014కు ముందు ఈశాన్య రాష్ట్రాల రైల్వే ప్రాజెక్టులకు కేవలం రూ.2,000 కోట్లు కేటాయిస్తే, తమ ప్రభుత్వం వచ్చాక ఆ నిధులను ఐదు రెట్లు పెంచిందని కేంద్రమంత్రి పేర్కొన్నారు.రైల్వే ప్రాజెక్టుతో పాటు ప్రధాని పలు కీలక రహదారులకు కూడా శంకుస్థాపన చేశారు. ఐజ్వాల్ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు రూ.500 కోట్లతో నిర్మించనున్న ఐజ్వాల్ బైపాస్ రోడ్, అలాగే తెన్జాల్%-%సియాల్‌సుక్, ఖాన్‌కాన్%-%రొంగురా రహదారుల పనులకు శ్రీకారం చుట్టారు. వీటితో పాటు, ఐజ్వాల్‌లోని ముువాల్‌ఖాంగ్‌లో ఎల్‌పీజీ బాట్లింగ్ ప్లాంట్‌కు, క్రీడాభివృద్ధి కోసం ఖేలో ఇండియా మల్టీపర్పస్ ఇండోర్ హాల్‌కు, రెండు రెసిడెన్షియల్ పాఠశాలలకు కూడా ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులు మిజోరం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడంలో కీలకపాత్ర పోషిస్తాయని ప్రభుత్వం ఒక ప్రకటనలో వెల్లడించింది.

# కాళేశ్వరంపై విచారణ అందుకే ఆగింది..

- మొదటి పేజి తరువాయి

ఆయన మాట్లాడుతూ, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు మానసికంగా ఒక్కటయ్యాయని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సీబీఐ విచారణ నుంచి తప్పించుకోవడానికి కేసీఆర్ బీజేపీ పెద్దల ముందు మోకరిల్లారని ఆరోపించారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# వలిగొండ మండల కేంద్రంలో కార్యాల సేవాపక్ష కార్యక్రమం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 13.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ సమక్షంలో. భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ కార్యాలయంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు శ్రీ బోల్ల సుదర్శన్ సారధ్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం, గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారి జన్మదినం సందర్భంగా నిర్వహించ తలపెట్టిన ""సేవా పక్షం "" వలిగొండ మండల కన్వీనర్ కందుల తానేష ఆధ్వర్యంలో.

నిర్వహించిన సమావేశంలో సేవా పక్షం కార్యక్రమాల వలిగొండ మండలానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి శ్రీమతి ఆకవరం వైజయంతి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వారు మాట్లాడుతూ ఈ పక్ష ఉత్సవాల్లో భాగంగా అన్ని బూతుల్లో, అన్ని గ్రామాల్లో తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణలు, మరియు గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా అన్ని గ్రామాల్లో స్వచ్ఛభారత్, ఇతర సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు ఇలాంటి అనేక కార్యక్రమాలు వలిగొండ మండలంలో చాలా పెద్ద ఎత్తున నిర్వహించాలని వారు కార్యకర్తలకు తెలియజేశారు. ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు పార్టీ ఇచ్చినటువంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని వారు మాట్లాడారు. ఈ సమావేశంలో వేములకొండ గ్రామానికి చెందిన పలువురు కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలో బోల్ల సుదర్శన్ ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా పక్షం మండల కో కన్వీనర్లు మందుల లక్ష్మి, పల్లెర్ల నరసింహ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు సిఎన్ రెడ్డి, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్, ఎలిమినేటి వెంకటేశం, ఆనంద్, పుల్లయ్య, రామ నర్సు, మంద నరసింహ వలిగొండ మండల ప్రధాన కార్యదర్శి లోడె లింగస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షులు గంగాధరి దయాకర్, మందుల నాగరాజు, మండల కార్యదర్శి ఎదురుగట్ల వెంకటేశం, వివిధ మోర్చాల అధ్యక్షులు రంజిత్ రెడ్డి, రామచంద్రు, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షాకాలం వచ్చే వ్యాధులపై అవగాహన



**సెప్టెంబర్ 13 ( సీ కే న్యూస్) మంచిర్యాల జిల్లా:**జన్నారం మండల్ తపాలాపూర్ గ్రామంలో సిద్ధి వినాయక గ్రామ సమైఖ్య మహిళా సంఘం మహిళలకు వర్షాకాలంలో వచ్చే వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పరిసరాల పరిశుభ్రత ,వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టిక ఆహారం, రక్తహీనత మరియు దోమల వల్ల కలిగే మలేరియా డెంగ్యూ ఫైలేరియా వ్యాధులపై అవగాహన కల్పిస్తూ దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జ్వరం, జలుబు ,దగ్గు ,ఒళ్ళు నొప్పులు లక్షణాలు కనబడితే మా ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని కొల్లూరి కమలాకర్ హెల్త్ అసిస్టెంట్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిసి కొమురవెల్లి,వివో ఏలు దుంపల రమాదేవి శ్రీనివాస్ ఆశా కార్యకర్తలు లలిత ,విజయ మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతో భట్టి ప్రలోభాలకు దిగాడు:- లింగాల కమల్ రాజ్

- బ్రోకర్లతో భట్టి చిల్లర రాజకీయాలు చేయిస్తున్నాడు
- మధిరలో బిఆర్ఎస్ పార్టీని ఇంచు కూడా కదిలించలేవు
- పోలీసులు ఫోన్లు చేసి మా నాయకులను బెదిరిస్తున్నారు..అన్ని చూస్తున్నాం
- గత పదేళ్ల కేసీఆర్ పాలనలో ఏనాడు అలా జరగలేదు
- చింతకాని ముఖ్య నాయకుల సమావేశంలో బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు





**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.జి పిచ్చయ్య** చింతకాని మండల ముఖ్య నాయకుల సమావేశం మండల కేంద్రంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ..భట్టి విక్రమార్క అధికార మదంతో,ఓటమి భయంతో..బిఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రలోభాలకు గురిచేస్తున్నారు అని విమర్శించారు.కమిషన్లతో వచ్చే డబ్బులతో ప్రలోభాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.మధిర నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని కదిలించడం భట్టి విక్రమార్క తరం కాదని కమల్ రాజు దుయ్యబట్టారు,అదేవిధంగా భట్టి విక్రమార్క చిల్లర రాజకీయాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు.పోలీసులు,అధికారులు కొంత మంది బిఆర్ఎస్ నేతలుకు ఫోన్ చేసి కాంగ్రెస్లో కి చేరాలని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు అని తన దగ్గర ఆధారాలు కూడా ఉన్నాయని కమల్ రాజు ఆరోపించారు.వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని..మిత్తితో సహా చెల్లిస్తాం అని ఈ సందర్భంగా హెచ్చరించారు.సోషల్ మీడియా కార్యకర్తలకు ఫోన్ చేసి బెదిరిస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో చింతకాని మండల అన్ని గ్రామాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమైన సమావేశం కి హాజరుకానున్న తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని




**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య :**నేడు 14/8/2025 ఆదివారం మధ్యాహ్నం 2:00 గంటలకు చింతకాని మండల పరిధిలోని కోదుమూరు గ్రామంలో ..పెంట్యాల అప్పారావు నివాసం నందు. జోన్ ఇన్చార్జిలకి గ్రామ శాఖ అధ్యక్షులకి, మండల సెల్ అధ్యక్షులకి, మండల సోషల్ మీడియా వారియర్స్ కి ముఖ్య సమావేశం. నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి. ముఖ్యఅతిథిగా.. తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని హాజరుకానున్నారు.

అనంతరం.. సాయంత్రం 6:00 గంటలకు అనంతసాగర్ గ్రామంలోని టిఆర్ఎస్ పార్టీ ల నుండి మల్లు నందిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు..

కావున మండల కాంగ్రెస్ నాయకులు, జోన్ ఇన్చార్జిలు గ్రామ శాఖ అధ్యక్షులు, హాజరుకావాలని విజ్ఞప్తి. అంబటి వెంకటేశ్వర్లు అధ్యక్షులు మండల కాంగ్రెస్ కమిటీ చింతకాని

## నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ,మత్కేపల్లి ఏర్పాటుపై మరో ముందడుగు..



**సి కెన్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య** :చింతకాని, ముదిగొండ మండలాలకు సంబంధించిన నూతన వ్యవసాయ మార్కెట్ నిర్మాణం కోసం మత్కేపల్లి గ్రామంలోని 41వ సర్వే నంబర్లలోని సేద్యానికి అనుకూలంగా లేని అసైన్డ్ భూమిని గుర్తించి, మార్కెట్ నిర్మాణం కొరకు చింతకాని మండల రెవెన్యూ అధికారులు ఖమ్మం జిల్లా కలెక్టరు కి మరియు ఆర్డీవో కి ప్రతిపాదనలు పంపారు.

సాధ్యమైనంత త్వరగా మార్కెట్ నిర్మాణం పూర్తి చేసి రైతుల అవసరాలకు అందుబాటులోకి తేవాలని రైతులు కోరుకుంటున్నారు.

నూతన వ్యవసాయ మార్కెట్ నిర్మాణం దిశగా ముందడుగు పడటంలో కీలకపాత్ర పోషించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్కకి చింతకాని మరియు ముదిగొండ మండల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ చైతన్య స్కూల్, ఖమ్మం 1 బ్రాంచ్‌లో ఘనంగా హిందీ దివస్ వేడుకలు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**హిందీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని సాంప్రదాయ నృత్యాలు, ప్రేరణాత్మక గీతాలు, పాత్రధారణలు, కథా వివరణలు ప్రదర్శించారు. విద్యార్థులు మీరాబాయి, కబీర్ దాస్, రహీమ్ తదితర కవుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు కూడా పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.

ప్రిన్సిపాల్ రావూరి నివేదిత గారు హిందీ ఎలా రాష్ట్ర భాషగా మరియు రాజ్య భాషగా అవతరించిందో వివరించి, హిందీ మాట్లాడటంలోని అవసరం, ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి ప్రేరణనిచ్చారు.

ఈ వేడుకకు శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, డీజీఎం చేతన్, ప్రిన్సిపాల్ రావూరి నివేదిత, వైస్ ప్రిన్సిపాల్ యాచమనేని శశాంక్, డీన్ చంద్రశేఖర్, ఇన్‌ఛార్జ్ శ్రీనివాస్, సైదులు బాబు,హిందీ హెచ్.ఓ.డి సలీం, ఆకాష్ మరియు ఇతర అధ్యాపకులు హాజరై విజయవంతం చేశారు.

## మైదానాల్లో నిరంతర క్రీడా కార్యక్రమాలు

- జాతీయ అంతర్జాతీయ పోటీలు నిర్వహించే సంస్థలకు సహకారం
- తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి
- ఘనంగా ప్రారంభమైన మొదటి ఆసియన్ టైక్వాండో ఓపెన్ ఇంటర్నేషనల్ టోర్నమెంట్

**సి కె న్యూస్ ప్రతినిధి:**మైదానాలు నిరంతరం క్రీడా కార్యక్రమాలతో కళకళలాడే విధంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చొరవ తీసుకుంటుందని

తెలంగాణ స్పోర్ట్స్అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు.

గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఏమికల్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరుగుతున్న మొదటి ఆసియన్ టైక్వాండో ఓపెన్ ఇంటర్నేషనల్ ఛాంపియన్ షిప్ ను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా శివసేనరెడ్డి మాట్లాడుతూ, భారత దేశంలో పుట్టిన అనేక ప్రాచీన క్రీడల నుండి ఏర్పడే మార్షల్ ఆర్ట్స్ క్రీడలని, ఆసియా దేశాల్లో మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ కు అత్యంత ఆదరణ ఉందని అన్నారు.

సెల్ ఫోన్, లాప్ టాప్లతో సామాజిక మాధ్యమాల ఓరవడిలో కొట్టుకుపోతున్న విద్యార్థులు యువత డ్రగ్స్ గంజాయి కి బానిసలుగా మారుతున్న నేపథ్యంలో మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ వారిలో యువతలో ఆత్మరక్షణకే కాకుండా ఆత్మవిశ్వాసము పెంపొందింప చేస్తాయని అన్నారు.

ఆతిధ్యానికి మారుపేరైన హైదరాబాద్ నగరంలో జాతీయ అంతర్జాతీయ పోటీలు నిర్వహించే సంస్థలకు తెలంగాణ క్రీడా శాఖ అవసరమైన మద్దతు తెలుపుతుందని అన్నారు.

ఒక స్పష్టమైన సమగ్రమైన నూతన క్రీడ విధానాన్ని ప్రకటించి దాని పటిష్టంగా అమలు చేస్తున్నామని ఆయన అన్నారు.

సమాజంలోని అన్ని వర్గాలు క్రీడల్లో భాగస్వామ్యం అయ్యే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు.

సెప్టెంబర్ 13, 14 తేదీల్లో గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న ఈ క్రీడా పోటీల్లో ఆసియా కు చెందిన 8 దేశాల నుండి దాదాపు 1,000 మంది టైక్వాండో క్రీడాకారులు పాల్గొంటున్నారు.

ఈ కార్యక్రమంలో ఎమికల్ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ వీణా వాహిని, ఇంటర్నేషనల్ టైక్వాండో మాస్టర్ జయంత్ రెడ్డి, టోర్నమెంట్ నిర్వాహకులు రవికుమార్, నరేష్, చందు, ఖాన్ సాహెబ్, ప్రేమ్ కుమార్ గౌడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ తాళ్లపల్లి రాములు విగ్రహం వద్ద పూలు వేసి నివాళులర్పించిన .సిపిఐ పార్టీ జిల్లా నాయకులు.





**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి జీ పిచ్చయ్య :** భారత కమ్యూనిస్టు పార్టీ (%జూ×% ) ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవంలో సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు జరిగే అందులో భాగంగా ఈ రోజు చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు స్వాతంత్ర సమరయోధులు కామ్రేడ్ తాళ్లపల్లి రాములు విగ్రహం వద్ద సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ భాగం హేమంతరావు పూలు వేసి నివాళులు అర్పించారు

## దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో "ఏఐ, రోబోటిక్స్ మరియు ఇంటెలిజెంట్ ప్రాసెస్ ఆటోమేషన్" పై సెమినార్



**సి కె న్యూస్ ప్రతినిధి:**దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో "ఏఐ, రోబోటిక్స్ మరియు ఇంటెలిజెంట్ ప్రాసెస్ ఆటోమేషన్" అంశంపై ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఏఐ నిపుణుడు బి. సతీష్ కుమార్ ముఖ్య వక్తగా హాజరై విద్యార్థులకు ప్రసంగించారు.

తాజా సాంకేతిక పరిణామాలు, కృత్రిమ మేధస్సు (%ూ×%) ప్రాధాన్యత, రాబోయే కాలంలో రోబోటిక్స్ మరియు ఆటోమేషన్ రంగాలు తీసుకురాబోయే అవకాశాలపై ఆయన విద్యార్థులకు విపులంగా వివరణ ఇచ్చారు. పరిశ్రమల్లో, విద్యారంగంలో, ఆరోగ్యరంగంలో, వ్యాపారాల్లో ఏఐ ఎలా ప్రభావం చూపుతోందో వివరించి, విద్యార్థులు ఈ రంగంలో ప్రావీణ్యం సాధించాలని సూచించారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ – "మా కళాశాలలో విద్యార్థులకు నిత్యం కొత్త విషయాలపై అవగాహన కలిగించేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించటం మా ప్రధాన లక్ష్యం. భవిష్యత్ సాంకేతికతలలో విజయం సాధించడానికి ఇలాంటి సెమినార్లు ఎంతో దోహదపడతాయి" అన్నారు.

కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చైతన్య , విభాగాధిపతులు ఏవో చిరంజీవి, ప్రియాంక, మానస, రాజ్, నవీన్, పుల్లయతో పాటు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాలకు రక్షణశాఖ మంత్రి రాజనాథ్ సింగ్

- మోడీ నాయకత్వంలో భారత్ బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుదల
- జీఎస్టీ దేశ చరిత్రలో మైలురాయి సంస్కరణ
- రైతాంగాన్ని రోడ్డున పెట్టిన కాంగ్రెస్ పాలన
- ఫసల్ బీమా .. రైతు బతుకుకి రక్షణ కవచం
- భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కో ఇన్చార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి.



**సి కె న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ విమోచన దినోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా వారం రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టనుందని ఆ పార్టీ జాతీయ నాయకుడు, తమిళనాడు%-%తెలంగాణ రాష్ట్రాల ఇన్‌ఛార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి వెల్లడించారు. ఈ వేడుకలకు రక్షణశాఖ మంత్రి రాజనాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. శనివారం ఖమ్మం జిల్లాలో పర్యటించారు. .ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి తతో కలిసి తిరుమలయ్యపాలెం మండలంలోని సుబ్లేడులో షోయబుల్లా ఖాన్ విగ్రహాన్ని ఆవిష్కరించినారు.ఆయన త్యాగాలు పాఠ్యాంశాల్లో చేర్చాలని పొంగులేటి కోరారు. పాత్రికేయుల విలువలు నిలబెట్టిన ఖాన్ స్ఫూర్తి సమాజానికి దారి చూపుతుందని పేర్కొన్నారు. పల్లెటూరి జర్నలిస్టుల సహాయ నిధికి తన వంతు సహాయంగా పది వేల రూపాయలు అందజేస్తున్నట్లు ప్రకటించారు.

### కాంగ్రెస్ ద్వంద్వ స్వభావం

ఉపరాష్ట్రపతి ప్రమాణస్వీకారానికి కాంగ్రెస్ హాజరు కాకపోవడాన్ని తీవ్రంగా ఎద్దేవా చేసిన పొంగులేటి, రాహుల్ గాంధీ రాజ్యాంగంపై మాటలు మాట్లాడుతూనే ఇలాంటి నిర్ణయం తీసుకోవడం వారి ద్వంద్వ స్వభావానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. తెలంగాణలో మూడు మంత్రులు ఖమ్మం జిల్లాకు చెందిన వారే అయినా, ప్రజలకు గిట్టుబాటు కాని పాలననే కొనసాగిస్తున్నారని విమర్శించారు.

### మోడీ నాయకత్వంలో బలమైన భారత్

ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా దేశవ్యాప్తంగా 'సుశాసన కార్యక్రమాలు' చేపట్టి, ఆయన 11 ఏళ్ల పాలనలో సాధించిన విజయాలను ప్రజలకు చాటుతామని పొంగులేటి తెలిపారు. మోడీ ఆధ్వర్యంలో భారత్ బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతోందని, అంతర్జాతీయ సంక్షోభాల నడుమ కూడా భారత్ అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని అన్నారు. ఫ్రాన్స్, బంగ్లాదేశ్, పాకిస్తాన్, శ్రీలంక వంటి దేశాలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన వేళ, మోడీ నేతృత్వం భారత్‌ను కొత్త ఎత్తులకు చేర్చిందని వివరించారు.

### దేశంలో జీఎస్టీ చారిత్రక సంస్కరణ

జీఎస్టీ అమలు దేశ చరిత్రలో మైలురాయిగా నిలిచిందని పొంగులేటి పేర్కొన్నారు. 140 కోట్ల భారతీయులు ఏదో ఒక విధంగా దానితో ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. ఓడిపోయిన స్థానాల్లోనే కాంగ్రెస్ ఎన్నికల దందా ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరచడమేనని తీవ్రంగా విమర్శించారు.

### రైతాంగాన్ని రోడ్డున పెట్టిన కాంగ్రెస్ పాలన

రాష్ట్రంలో నెలకొన్న యూరియా సంక్షోభానికి కాంగ్రెస్ పాలనకే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని పొంగులేటి ఆరోపించారు. రైతులు పంట పొలాల్లో కాకుండా ఎరువుల కోసం రోడ్లపై క్యూలలో నిలబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "పండుగ లేదు.. పబ్బంలేదు.. ఎండలేదు.. వానలేదు.. కానీ రైతు రాత్రింబవళ్లు ఎరువుల క్యూలలో నిలబడి అలసిపోతున్నాడు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్, పాసుబుక్ చేతబట్టుకొని రైతులు పడుతున్న ఇబ్బందులు చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని వ్యాఖ్యానించారు.

### యూరియా దారిమళ్లింపులో కాంగ్రెస్ నేతల పాత్ర

కేంద్రం నుంచి రాష్ట్రానికి సరఫరా చేసిన యూరియాను దారి మళ్లించి, రైతులను ఇబ్బందుల్లోకి నెట్టేసిన కాంగ్రెస్ నేతలు, తిరిగి కేంద్రంపై నిందలు వేయడం బాధాకరమని ఆయన మండిపడ్డారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వైఫల్యమే రైతు సమస్యలకు కారణమని ఆరోపించారు. "మంత్రులు కాంట్రాక్టర్లు, కాంట్రాక్టర్లు మంత్రుల్లా మారిపోయారు. ఇది కాంగ్రెస్ వ్యాపార రాజకీయాల పరాకాష్ఠ" అని వ్యాఖ్యానించారు.

### ఫసల్ బీమా రైతు రక్షణ కవచం

రైతు సమస్యలపై ప్రత్యక్షంగా స్పందించిన పొంగులేటి, మహిళా రైతులకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన వివరాలు తెలియజేశారు. స్వల్ప ప్రీమియం చెల్లిస్తే మిగతా భారం కేంద్రం భరిస్తుందని, పంట నష్టపోతే నష్టపరిహారం నేరుగా రైతు బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని వివరించారు. సహజ విపత్తులు, కరువు, వడగండ్ల వాన కారణంగా పంట నష్టపోయినా ఈ పథకం రైతు బతుకుకు రక్షణ కవచంలా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు , పాలేరు అసెంబ్లీ కాంటెస్ట్ అభ్యర్థి నన్నా రవికుమార్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంగల సత్యనారాయణ , రాష్ట్ర నాయకులు జి వెంకటేశ్వర్లు, మందడపు సుబ్బారావు ,దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మందడపు ప్రభాకర్ రెడ్డి , గుత్తా వెంకటేశ్వర్లు, సుదర్శన్ మిశ్రా, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, రవి రాథోడ్ , విజయ రెడ్డి, రజినీ రెడ్డి , నెల్లూరి బెనర్జీ, నగరికంటే వీరభద్రం మండల కన్వీనర్ ఇందూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం లో ఫోటో ట్రేడ్ ఎక్స్పో 2025 పోస్టర్ల ఆవిష్కరణ



**సి కె న్యూస్ షాద్ నగర్:సెప్టెంబర్ 13:** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డ్ లో తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించనున్న ఫోటో ట్రేడ్ హైదరాబాద్ ఎక్స్పో %-% 2025 పోస్టర్లను శుక్రవారం జిల్లా అధ్యక్షులు శివలింగంగౌడ్,మండల అధ్యక్షులు రవితేజ, ప్రధాన కార్యదర్శి ఎంజాల రాజు ,కోశాధికారి విజయ్ కుమార్ ,మరియు కార్యవర్గ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.ఈ నెల 19, 20, 21 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న ఈ ఎక్స్పోలో ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ రంగంలో తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రదర్శించనున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శివలింగంగౌడ్ మాట్లాడుతూ....ఫోటో గ్రాఫర్లు ప్రస్తుతం నడుస్తున్న ఏ ఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) అందిపుచ్చుకొని కస్టమర్లను సంతృప్తి పరచాలన్నారు. ఇలాంటి ఫోటో ఎక్స్పోలు వృత్తి అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో, జిల్లా కార్యవర్గ సభ్యులు మంచనపల్లి శేఖర్ గౌడ్,ఫరూఖ్ నగర్ మండల ఉపాధ్యక్షుడు జహీర్ , శివకుమార్ చారి ,మహిపాల్ ,అనీల్,నరేందర్, భాస్కర్ గౌడ్,జగదీశ్వర్,శేఖర్, శ్రీశైలం,సంతోష్ బాలు,సురేష్, లింగం,ఆంజనేయులు చారి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ఆవిర్భించిన 12ఏళ్ల తర్వాత ఫోటోగ్రాఫర్ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంలో మొదటి విజయం సాధించిన తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్.



**సి కె న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ వెంకట్ రెడ్డి గారు, మరియు రాష్ట్ర అధ్యక్షులు హుసేన్ గారి నేతృత్వంలో %జవీ% రేవంత్ రెడ్డి గారిని వారి నివాసంలో కలిసి రాష్ట్రంలో ఫోటోగ్రాఫర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్ళారు

1.రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు కెమెరాల పైన విధిస్తున్న 18% %+ూ% వలన ఫోటోగ్రాఫర్స్ పై స్థోమతకు మించిన భారం పడుతుందని అది రీయింబర్స్మెంట్ రూపంలో తిరిగి ఇప్పించాలని కోరడం జరిగింది.

2. ఫోటోగ్రాఫర్లకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని,

3. హైదరాబాద్ పట్టణంతో పాటు అన్ని జిల్లా కేంద్రాలలో ఫోటో భవనాలు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారినీ కోరడం జరిగింది.

4.అర్హులైన ఫోటోగ్రాఫర్స్ కు ప్రభుత్వ గుర్తింపు కార్డులు అందజేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళారు

అనంతరం హైదరాబాద్ లో నిర్వహిస్తున్ ఫోటో ట్రేడ్ ఎక్స్పో కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొనవలసిందిగా ఆహ్వానించిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వెంకట్ రెడ్డి గారు,అధ్యక్షులు %ాఖ%.హుసేన్ గారు,కోశాధికారి మాధవరెడ్డి రెడ్డి గారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుటుంబ భరోసా ఇన్చార్జి నాగరాజు గారు,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ జంగారెడ్డి గారు మరియు %ఖీూాూ% వైస్ ప్రెసిడెంట్ వీరేశ్ గారు మరియు రాష్ట్ర %×ధ్రూ=ా% శేఖర్ గౌడ్ గారు పాల్గొన్నారు.

# హాస్పటల్ చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన మరీదు రామక్రిష్ణ



**సీ కే న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య**

చింతకాని మండలం చిన్నమండవ గ్రామానికి చెందిన మోచర్ల చంటి, కాసిమాల సాయి చరణ్ ఖమ్మం వేరు వేరు ప్రవేట్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి వారియొక్క ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరిదు రామకృష్ణ మరియు నిమ్మ తోట ముత్తయ్య పాల్గొన్నారు....

# ప్రధాని నరేంద్ర మోడీ బర్త్ డే సందర్భంగా సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి

**యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మాస శ్రీనివాస్**

**సీ కే న్యూస్,తిరుమలాయపాలెం సెప్టెంబర్ 13:** భారత ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సెప్టెంబర్ 17 సందర్భంగా అక్టోబర్ 2 వరకు 15 రోజుల పాటు నిర్వహించవలసిన సేవ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ పేర్కొన్నారు బిజెపి జాతీయ పార్టీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర శాఖ సూచనలతో శనివారం మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో సన్నాహక సమావేశం మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నలమాస శ్రీనివాస్ పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారి జన్మదినం సందర్బంగా రక్తదాన శిబిరాలు, చిత్రాలేఖనం,



స్వచ్ఛ భారత్, నమో మారథాన్, దివ్యాంగులకు సన్మానం, అక్టోబర్ 02 న మహాత్మా గాంధీగారికి, లాల్ బహదూర్ శాస్త్రి గారికి నివాళులు అర్పించడం వంటి కార్యక్రమాలను నిర్వహించలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుండా శ్రీనివాస రెడ్డి, పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి మండలం ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్, వీరభద్రం సందీప్ శరత్ సంతోష్ మహేష్ తదిదారులు పాల్గొన్నారు.

# వన్డే లీగ్‌లో హృషికేష్ ఔరా చేతన అకాడమీ ప్రతిభ కళ్ళకు కట్టిన ప్రదర్శన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), సెప్టెంబర్ 12:** భద్రాచలం: హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన హెచ్ సి ఏ వన్డే లీగ్స్లో భద్రాచలం యువకుడు హృషికేష్ ఘన ప్రదర్శన కనబర్చాడు. 104 బంతులు ఎదుర్కొని 11 బౌండరీలు, 2 సిక్సర్ల సాయంతో అజేయంగా 90 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. జట్టులోనే అత్యధిక పరుగులు సాధించడం విశేషంగా నిలిచింది. హృషికేష్ కొన్నేళ్లుగా భద్రాచలం చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీలో కోచ్ చరణ్ తేజ వద్ద శిక్షణ పొందుతున్నాడు. అదే అకాడమీకి చెందిన గురు విద్వాన్ ఇప్పటికే అండర్-14, అండర్-16 నేషనల్స్ లో రాణించగా, ప్రస్తుతం అండర్-19 స్టేట్ ప్రాబబుల్స్‌లో కొనసాగుతున్నాడు.గురు విద్వాన్, హృషికేష్ అన్నదమ్ములు కావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇద్దరూ క్రమంగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటే అవకాశం ఉందని కోచ్ చరణ్ తేజ ఆశాభావం వ్యక్తం చేశారు.

# లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీనీ విజయవంతం చేయండి

- లంబాడీల ఆత్మగౌరవం కించపరిచే విధంగా మాట్లాడితే ఖబర్దార్
- లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు అజ్మీర సుశీల బాయ్



**సి కె న్యూస్ ప్రతినిధి:** నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో లంబాడీల ఆత్మ గౌరవ ర్యాలీనీ విజయవంతం చేయాలనీ ఖమ్మం జిల్లాలోని లంబాడి ప్రజా సంఘాలు ప్రజాప్రతి నిధులు సంఘ నాయకులు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అజ్మీర సుశీల బాయ్ మాట్లాడుతూ భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు,సోయం బాపూరావు లంబాడీల ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా అసత్య ఆరోపణలు మానుకోవాలని సూచించారు.లంబాడీలు రాజ్యాంగబద్ధంగా షెడ్యూల్ ట్రైబల్ గా ఎస్టీలుగా గుర్తించబడ్డారని అన్నదమ్ముల ఉన్న గిరిజన తెగల మధ్య ఘర్షణ వాతావరణం సృష్టిస్తూ రాజకీయ లబ్ధికోసం ఏజెన్సీలో %+ూ చీశీ%.3, 5 వ షెడ్యూల్డ్ 1/70 , పీసా చట్టాలు పాలకులు అగ్రవర్ణాలు కాలరాస్తూ ఉంటే రాజ్యాంగ బద్ధంగా ఎమ్మెల్యేగా నియమకమైన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు రాజ్యాంగానికి వ్యతిరేకంగా గిరిజన చట్టాల పరిరక్షణ కోసం చట్టసభల్లో ప్రశ్నించడం మానీ లంబాడీల ఆత్మగౌరవం దెబ్బ తీసే విధంగా ప్రవర్తించడం సబబు కాదని ఇలాంటి వారి పట్ల గిరిజన తెగలు అప్రమత్తంగా ఉండాలనీ అన్నారు. ఖమ్మం జిల్లా వివిధ మండలాల నుంచి లంబాడి సంఘాల నాయకులు మేధావులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు విద్యావేత్తలు ప్రభుత్వ ఉద్యోగస్తులు కార్మికులు కర్షకులు విద్యార్థులు, ఖమ్మం జిల్లా మరియు కామేపల్లి, సింగరేణి టేకులపల్లి, మొదలగు మండలం నుంచి లంబాడి ప్రజలందరూ ప్రతి ఒక్కరు అత్యధిక సంఖ్యలో పాల్గొనీ లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీనీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పోస్టర్ ఆవిష్కరించిన కాంపెల్లి కనకేష్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),సెప్టెంబర్ 13,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం శ్రీనివాస్ కాలనీ లో కాంపెల్లి కనకేష్ కో ఆపరేటివ్ సొసైటీ వైస్ చైర్మన్ పాల్వంచ వారి నివాస చాంబర్లో దళిత జర్నలిస్టు ఫోరం పదవ రాష్ట్ర మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కంపెల్లి కనకేష్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్న జర్నలిస్టులకు మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని దళిత జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో సెప్టెంబర్ 19 నిర్వహిస్తున్న పదవ మహాసభ విజయవంతం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రత్నకుమార్ వార్త తరంగాలు స్టాఫ్ రిపోర్టర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రొక్కాల నవీన్ కాకతీయ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏబీ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ కంచు శ్రీనివాస్ అశ్వరావుపేట ఆర్సి ఇన్చార్జ్ గాండీవం బుల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ నూతన అధ్యక్షుడిగా:బచ్చు శ్రీనివాస్.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 13.** యాదాద్రి భువనగిరి జిల్లా వడిగొండ మండల:పట్టణ కేంద్రంలోని శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీదేవి దుర్గా శరన్నవరాత్రి ఉత్సవ నూతన కమిటీ 2025 బచ్చు శ్రీనివాస్ ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వలిగొండ పట్టణ దేవీ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని అధ్యక్షుడు పదవి సహకరించిన శివాజీ యువజన సంఘానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గౌరవ అధ్యక్షులుగా మైసొల్ల రాంనర్సు,ప్రధాన కార్యదర్శులుగా మైసొల్ల శ్రీకాంత్,రేగురి అమరేందర్,కుంభం వెంకటరమణా రెడ్డి,కోశాధికారిగా మాటూరి కృష్ణ,పాతకోట నరేష్,ఉపాధ్యక్షులు కూర వెంకటేష్,బుంగమట్ల శ్రీకాంత్,దంతూరి అరుణ్ కుమార్,కీర్తి వెంకటేష్,మైసొల్ల ప్రవీణ్,ఎన్నికయ్యారు.

# రాజారెడ్డి.. వర్సెస్ జగన్ .. ఏందిరయ్యా ఇది.. అప్పుడేనా?

రాజకీయ పార్టీల్లో లెగసీ కంటిన్యూ చేయడానికి అన్నా చెల్లెళ్లు పోటీ పడుతున్నారు. ప్రధానంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి రాజకీయ వారసత్వంపై కుటుంబాల్లోనే విభేదాలు తలెత్తాయి. అయితే తండ్రి నుంచి సంక్రమించిన రాజకీయాలకు వారసుడెవరు? అనేది నిర్ణయించేది నేతలు కాదు.. ఆ కుటుంబం కాదన్నది మర్చిపోతున్నారు. వారసుడు తామేనంటూ ప్రకటనలు చేస్తున్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ లోనూ కల్వకుంట్ల కవిత, కేటీఆర్ ల మధ్య విభేదాలు తలెత్తాయి. కేవలం రాజకీయ ఆధిపత్యం కోసమే ఈ కీచులాటలని చెప్పకతప్పదు. ఆంధ్రప్రదేశ్ లోనూ ఎప్పటి నుంచో వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసత్వంపై యుద్ధమే జరుగుతుంది. వైఎస్ షర్మిల, వైఎస్ జగన్ ల మధ్య వార్ నడుస్తుంది. తాజాగా వైఎస్ రాజారెడ్డి వైఎస్ వారసుడంటూ షర్మిల చేసిన వ్యాఖ్యలతో మరోసారి రాజకీయ వారసత్వంపై రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చ జరుగుతుంది.

**రాజకీయ వారసత్వం కోసం...**

సాధారణంగా తండ్రి మరణించిన వెంటనే రాజకీయ వారసత్వం కోసం కొందరు పోటీ పడతారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ కూడా ఇందిరా గాంధీ మృతి తర్వాత రాజీవ్ గాంధీ, రాజీవ్ గాంధీ మరణం తర్వాత రాహుల్ గాంధీ వారసులుగా నిలిచారు. మేనకా గాంధీ వారసత్వంపై విభేదించారు. మేనకాగాంధీ తన వారసుడిగా వరుణ్ గాంధీని రంగంలోకి దించారు. అయితే చివరకు రాజకీయ వారసత్వం సోనియాగాంధీ ఇంటికి చేరుకుంది. మేనకా గాంధీ బీజేలో చేరిపోయారు. ఇక ప్రియాంక ఉన్నప్పటికీ ఆమె వారసత్వం జోలికి పోలేదు. అన్న రాహుల్ గాంధీ మాత్రమే వారసత్వం చేపట్టాలని చెబుతుంది. తమిళనాడులో కరుణానిధి మరణం తర్వాత స్టాలిన్, ఆళగిరి మధ్య వారసత్వ పోరు ప్రారంభమయినా పార్టీతో పాటు అధికారం కూడా స్టాలిన్ చేతుల్లోకి వచ్చింది. ఆళగిరి కనిపించడం లేదు.

**జగన్ సొంత పార్టీ పెట్టుకోవడంతో...**

ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణించిన తర్వాత వైఎస్ జగన్ సొంత పార్టీ పెట్టుకున్నారు. ఆయనను జనం ఆదించారు. 2019 ఎన్నికల్లో అధికారాన్ని కట్టబెట్టారు. అయితే ఇప్పుడు వైఎస్ వారసుడు వైఎస్ రాజారెడ్డి అంటూ తన కుమారుడిని రంగంలోకి దించారు. అయితే రాజారెడ్డి ఇంటిపేరు వైఎస్ కాదంటూ వైసీపీ సోషల్ మీడియాలో పెద్దయెత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. తన భర్త ఇంటి పేరు కుమారుడికే వస్తున్నా వైఎస్ ట్యాగ్ లైన్ వదలడానికి షర్మిల ఇష్టపడటం లేదు. తన కుమారుడికి రాజారెడ్డి అని వైఎస్ నామకరణం చేశారంటూ గుర్తు చేస్తున్నారు. అయితే రాజారెడ్డిని గుర్తించాల్సింది వైఎస్ కుటుంబ సభ్యులు కాదు.. షర్మిల అభిమానులు కాదు.. వైసీపీ వీరాభిమానులు కూడా కాదు. రాజారెడ్డి రాజకీయ ప్రవేశం చేసి వస్తే ఆయనను నేతగా గుర్తించాల్సింది ప్రజలు మాత్రమేనన్న విషయం మరిచిపోయి వ్యవహరిస్తున్నారన్న కామెంట్స్ బహిరంగంగానే వినిపిస్తున్నాయి.

**కాంగ్రెస్ ఓటు బ్యాంకు మొత్తం...**

వైఎస్ రాజశేఖర్ రెడ్డి బతికున్నంత కాలం కాంగ్రెస్ లోనే ఉన్నారు. పదవి ఉన్నా లేకున్నా ఆయన పార్టీని వీడలేదు. చివరకు రెండుసార్లు ముఖ్యమంత్రి అయ్యారు. కానీ వైఎస్ జగన్ సొంత పార్టీ పెట్టుకున్న తర్వాత కాంగ్రెస్ ఓటు బ్యాంకు మొత్తం వైసీపీకి షిఫ్ట్ అయింది. అంటే వైఎస్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తల్లో ఎక్కువ మంది వైఎస్ వారసుడిగా నాడు జగన్ ను గుర్తించారు. ఇప్పుడు కూడా రాజారెడ్డి రాజకీయాల్లోకి వచ్చినప్పటికీ వారసుడిగా షర్మిల ప్రకటించుకుంటే చాలదు. రేపు రాజారెడ్డి జనంలోకి వచ్చినప్పుడు ఆయనకు కనిపించే ఆదరణ, ఆయన సాధించే గెలుపులు వంటివి మాత్రమే వైఎస్ వారసుడు ఎవరన్నది తేల్చనున్నాయి. రాజారెడ్డి ఇంకా రాజకీయాల్లోకి రాకముందే ఆయన చుట్టూ వారసత్వంపై చర్చ జరుగుతుండటం విచిత్రమనే అనుకోవాలి. వైఎస్ షర్మిల కూడా తాను గత ఐదేళ్ల నుంచి సాధించింది రాజకీయాల్లో ఏమీ లేదని, రాజారెడ్డిని కూడా ఈ మురికి కూపంలోకి ఎందుకు తెస్తున్నారంటూ సోషల్ మీడియాలో వైఎస్ అభిమానులు కామెంట్ చేస్తున్నారు.

# గర్భిణి మీద 'టార్చ్'

గర్భంలోని పిండం, పుట్టిన శిశువు సరిగా ఎదగటంలో తల్లి ఆరోగ్యమే కీలకం. గర్భధారణ సమయంలో తలెత్తే ఎలాంటి ఇన్‌ఫెక్షన్లయినా బిడ్డ మీద విపరీత ప్రభావం చూపొచ్చు. టార్చ్ (టీఓఆర్‌సీహెచ్) ఇన్‌ఫెక్షన్లు మరింత ప్రమాదకరం. అందుకే వీటిని ముందుగానే గుర్తించటం చాలా ముఖ్యం. ఇందుకు తేలికైన రక్త పరీక్ష ఎంతగానో తోడ్పడుతుంది. ఇంతకీ దీని ప్రాధాన్యమేంటి? ఎవరికి అవసరం? ఎలా ఉపయోగపడుతుంది?

గర్భంలోని పిండం, పుట్టిన శిశువు సరిగా ఎదగటంలో తల్లి ఆరోగ్యమే కీలకం. గర్భధారణ సమయంలో తలెత్తే ఎలాంటి ఇన్‌ఫెక్షన్లయినా బిడ్డ మీద విపరీత ప్రభావం చూపొచ్చు. టార్చ్ (టీఓఆర్‌సీహెచ్) ఇన్‌ఫెక్షన్లు మరింత ప్రమాదకరం. అందుకే వీటిని ముందుగానే గుర్తించటం చాలా ముఖ్యం. ఇందుకు తేలికైన రక్త పరీక్ష ఎంతగానో తోడ్పడుతుంది. ఇంతకీ దీని ప్రాధాన్యమేంటి? ఎవరికి అవసరం? ఎలా ఉపయోగపడుతుంది?



గర్భిణులకు సాధారణంగానే రోగనిరోధకశక్తి తక్కువగా ఉంటుంది. దీంతో ఇన్‌ఫెక్షన్ల ముప్పూ పెరుగుతుంది. అందువల్ల జాగ్రత్త తప్పనిసరి. ముఖ్యంగా టార్చ్ ఇన్‌ఫెక్షన్ల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలి. టార్చ్ అంటే? ఇన్‌ఫెక్షన్ల తొలి అక్షరాల సముదాయం. టి (టాక్సోప్లాస్మోసిస్), ఓ (హెచ్ఐవీ, సిఫిలిస్, పార్వోవైరస్ వంటి ఇతర ఇన్‌ఫెక్షన్లు), ఆర్ (రుబెల్లా), సీ (సైటోమెగాలో వైరస్), హెచ్ (హెర్పిస్ సింప్లెక్స్ వైరస్).. వీటన్నింటినీ స్ఫురించేలా ఈ పేరు పెట్టారన్నమాట. ఇవి గర్భధారణ సమయంలో, కాన్పు సమయంలో తల్లి నుంచి బిడ్డకు సంక్రమించే ప్రమాదముంది. జబ్బులను ఎదుర్కొనే రోగనిరోధక శక్తి పిండానికి ఉండదు కాబట్టి టార్చ్ ఇన్‌ఫెక్షన్లు గర్భధారణ సమయంలో చిక్కులు కలిగించొచ్చు. పిండం సరిగా ఎదగకపోవచ్చు. అవయవ లోపాలతో పుట్టొచ్చు. ఇన్‌ఫెక్షన్ల రకాలు, ఎదుగుతున్న సమయంలో వాటికి ఎంత సమయం వరకూ గురయ్యారనే దాన్ని బట్టి దుష్పరిణామాలు ఆధారపడి ఉంటాయి. గర్భం ధరించిన తొలిదశలో ఇవి దాడి చేస్తే మరింత ఎక్కువ నష్టం కలగొచ్చు. ఇక్కడే వీటిని గుర్తించే టార్చ్ పరీక్ష ప్రాధాన్యం సంతరించుకుంటోంది.

**ఇదెలా ఉపయోగపడుతుంది?**

ఇన్‌ఫెక్షన్ల బారినపడ్డప్పుడు వాటిని ఎదుర్కోవటానికి శరీరం కొన్ని యాంటీ బాడీలను సృష్టించుకుంటుంది. వీటిని గుర్తించటమే టార్చ్ పరీక్ష ప్రత్యేకత. గర్భిణికి గానీ పిండానికీ గానీ ఇన్‌ఫెక్షన్ల లక్షణాలుంటే ఈ పరీక్ష చేస్తారు. తల్లికి ఇటీవలే ఇన్‌ఫెక్షన్ సోకిందా? ఇంతకుముందు ఎప్పుడైనా సోకిందా? అసలు జబ్బే లేదా? అనేవి ఇందులో తెలుస్తాయి. కాన్పు తర్వాత తల్లికి లేదా శిశువుకు ఇన్‌ఫెక్షన్ సోకినట్టు అనుమానించినప్పుడూ ఈ పరీక్ష చేస్తారు.

గర్భిణుల్లో అనుమానించేదెలా?

మామూలుగా గర్భిణులకు చేసే అల్ట్రాసౌండ్ స్కాన్‌లో పిండం ఇన్‌ఫెక్షన్‌కు సంబంధించిన సూచికలు ఉన్నట్టయితే అనుమానిస్తారు. కొన్నిసార్లు జ్వరం, చర్మం మీద దద్దు వంటి లక్షణాలతోనూ జబ్బులను పోల్చుకోవచ్చు. ఇన్‌ఫెక్షన్లతో బాధపడుతున్నవారికి గర్భిణులు సన్నిహితంగా ఉన్నప్పుడు లక్షణాలేవీ లేకపోయినా అనుమానించాల్సి ఉంటుంది.

గర్భస్థ శిశువులో అనుమానించేదెలా?

**పిండం ఎదుగుదల సరిగా లేనప్పుడు.**

స్కాన్ పరీక్ష చేసినప్పుడు కొన్నిసార్లు కడుపు భాగంలో ప్రకాశవంతమైన గీతల వంటి ఆకారాలు కనిపించొచ్చు. ఇవి రుబెల్లా ఇన్‌ఫెక్షన్‌కు సంకేతం కావొచ్చు.

గుండెలో లోపాలు.. ముఖ్యంగా పల్మనరీ కవాటం సంకోచించటం, గోడల మధ్య పొరలో రంధ్రం ఉండటం.

పిండం ఉబ్బటం (ఫీటల్ హైడ్రాప్స్). పార్వోవైరస్ ఇన్‌ఫెక్షన్ మూలంగా రక్తహీనత తలెత్తి పిండం శరీరమంతంటా ద్రవాలు పేరుకుపోతాయి. దీంతో పిండం ఉబ్బుతుంది.

**కాన్పు తర్వాత కూడా**

పుట్టిన తర్వాత శిశువులో ఇన్‌ఫెక్షన్లకు సంబంధించిన లక్షణాలు కనిపిస్తే తల్లీ, బిడ్డా ఇద్దరికీ పరీక్ష అవసరమవుతుంది. ఆ లక్షణాలు ఇవీ..

తల్లి కడుపులో పిండం క్రమంగా పెరుగుతూ వస్తుంది. ఆయా నెలల్లో ఉండాల్సిన దాని కన్నా చాలా తక్కువ సైజుతో బిడ్డ పుట్టినప్పుడు.

వినికిడి లోపించటం, మానసిక ఎదుగుదల తగ్గటం.

మూర్ఛ.

పుట్టుకతో గుండె లోపాలు.

శుక్లాలు.

కాలేయం, ప్లీహం పెద్దగా ఉండటం.

ప్లేట్‌లెట్ల సంఖ్య తక్కువగా ఉండటం.

కామెర్లు.

**ఎవరికి అవసరం?**

గర్భిణులందరికీ టార్చ్ పరీక్ష అవసరం లేదు. కాబట్టి దీన్ని ఎవరికి చేయాలనేది గుర్తించటం చాలా ముఖ్యం. గైనకాలజిస్ట్, పిండానికి చికిత్స చేసే నిపుణులు, మైక్రోబయాలజిస్ట్ కలిసి ఎవరికి పరీక్ష అవసరమో నిర్ణయిస్తారు. ఇప్పుడు ఆయా ఇన్‌ఫెక్షన్లను వేర్వేరుగా గుర్తించే పీసీఆర్ వంటి పరీక్షలూ ఉన్నాయి. మైక్రో బయాలజిస్ట్ సలహా మేరకు వీటిని చేయాల్సి ఉంటుంది. ఇన్‌ఫెక్షన్ తొలిదశలో సూక్ష్మక్రిముల కల్చర్ లేదా యాంటీజెన్‌లను గుర్తించే పరీక్షలూ అవసరమవ్వచ్చు.

టార్చ్ ఇన్‌ఫెక్షన్లు ఎలా సోకుతాయి?

**టాక్సోప్లాస్మోసిస్:** ఇది పరాన్నజీవితో తలెత్తుంది. సరిగా ఉడికించని మాంసం లేదా పిల్లి మలం ప్రభావానికి గురికావటం వల్ల సోకుతుంది.

**హెచ్ఐవీ, సిఫిలిస్:** లైంగిక సంపర్కం, వైరస్‌తో కూడిన రక్తం వంటి వాటితో సంక్రమిస్తాయి.

**పార్వోవైరస్:** ఇది పెంపుడు జంతువుల నుంచి సంక్రమించే ఇన్‌ఫెక్షన్. ఇది జలుబు మాదిరిగా శ్వాస, దగ్గు, లాలాజలం ద్వారా ఒకరి నుంచి మరొకరికి అంటుకుంటుంది. రక్తం ద్వారానూ వ్యాపించొచ్చు.

రుబెల్లా: ఇప్పుడు చాలామంది రుబెల్లా టీకా వేయించుకుంటున్నారు. అందువల్ల ఇది అరుదనే చెప్పుకోవచ్చు. అయితే చిన్నప్పుడు ఎంఎంఆర్ టీకా వేయించుకోకపోతే తల్లి నుంచి బిడ్డకు సంక్రమించొచ్చు.

సైటోమెగాలో వైరస్: ఇదొరకం హెర్పిస్ వైరస్. ఇది లాలాజలం, ఇతర శరీర స్రావాల ద్వారా వ్యాపిస్తుంది.

హెర్పిస్ సింప్లెక్స్ వైరస్: ఇది ప్రధానంగా ఒకరి చర్మానికి మరొకరి చర్మం నేరుగా తాకటం ద్వారా సంక్రమిస్తుంది.

ఫలితాల అర్థమేంటి?

టార్చ్ పరీక్ష ఫలితాలను పాజిటివ్ లేదా నెగెటివ్‌గా సూచిస్తారు. ఆయా సూక్ష్మక్రిములకు సంబంధించిన ఐజీజీ, ఐజీఎం యాంటీబాడీలు ఉన్నట్టయితే పాజిటివ్‌గా, లేకపోతే నెగెటివ్ ఫలితం కనిపిస్తుంది.

గర్భిణుల్లో ఐజీఎం యాంటీబాడీలు ఉన్నట్టయితే అప్పుడు ఇన్‌ఫెక్షన్లతో బాధపడుతున్నారని అర్థం.

ఐజీజీ యాంటీబాడీ ఉండి, ఐజీఎం లేనట్టయితే అప్పుడు ఇన్‌ఫెక్షన్ చురుకుగా లేదన్నమాట.


ఐజీజీ యాంటీబాడీ ఉంటే గతంలో ఏదో ఒక టార్చ్ ఇన్‌ఫెక్షన్ బారినపడి ఉండొచ్చనే దానికి సంకేతం. ఇప్పుడు దాన్ని ఎదుర్కొనే రోగ నిరోధకశక్తిని సంతరించుకున్నారని భావిస్తారు.

ఒకసారి పరీక్ష చేశాక రెండు వారాల తర్వాత మరోసారి పరీక్ష చేసి చూస్తారు. రెండో పరీక్షలో ఐజీజీ యాంటీబాడీ మోతాదులు పెరిగినట్టయితే ఇటీవల ఇన్‌ఫెక్షన్ బారినపడినట్టు భావిస్తారు. ఒకవేళ రెండోసారి పరీక్షలో యాంటీబాడీల మోతాదులు పెరగకపోతే గర్భిణికి గతంలో ఇన్‌ఫెక్షన్ వచ్చి ఉండొచ్చని, ఇప్పుడు దాన్ని ఎదుర్కోవటానికి రోగనిరోధశక్తిని సంతరించుకొని ఉండొచ్చని అనుకోవచ్చు.

# నడుము జాగ్రత్త సుమా

మనల్ని నిటారుగా ఉంచేది, తేలికగా కదలటానికి తోడ్పడేది వెన్నెముకే. అయినా దీన్ని పెద్దగా పట్టించుకోం. ఇష్టమున్నట్టుగా కూర్చుంటాం, లేస్తుంటాం. ఎడాపెడా బరువులు ఎత్తేస్తుంటాం. ఏదైనా నొప్పి పుట్టేంతవరకూ అసలు వెన్నెముక ఉందన్న సంగతే మరచిపోతుంటాం. మొదట్లో నొప్పి కొద్దిగానే ఉండొచ్చు. ఏదో ఒక వైపునకు వంగినప్పుడో, తిరిగినప్పుడో నొప్పిగా అనిపించొచ్చు. క్రమంగా తీవ్రమై, పనులు చేసుకోవటానికీ ఇబ్బంది కలగొచ్చు.

మనల్ని నిటారుగా ఉంచేది, తేలికగా కదలటానికి తోడ్పడేది వెన్నెముకే. అయినా దీన్ని పెద్దగా పట్టించుకోం. ఇష్టమున్నట్టుగా కూర్చుంటాం, లేస్తుంటాం. ఎడాపెడా బరువులు ఎత్తేస్తుంటాం. ఏదైనా నొప్పి పుట్టేంతవరకూ అసలు వెన్నెముక ఉందన్న సంగతే మరచిపోతుంటాం. మొదట్లో నొప్పి కొద్దిగానే ఉండొచ్చు. ఏదో ఒక వైపునకు వంగినప్పుడో, తిరిగినప్పుడో నొప్పిగా అనిపించొచ్చు. క్రమంగా తీవ్రమై, పనులు చేసుకోవటానికీ ఇబ్బంది కలగొచ్చు.



**పెద్ద సమస్యే**

నడుం నొప్పి తరచూ చూసేదే. 30-50 ఏళ్ల వయసువారిలో సుమారు 20% మంది ఏదో ఒక సమయంలో నడుం నొప్పిని అనుభవించినవారే. అన్ని వృత్తుల్లోనూ గైర్హాజరీకి ప్రధాన కారణాల్లో ఇదొకటి. ప్రపంచవ్యాప్తంగా నడుం నొప్పి సమస్య బారినపడుతున్నవారి సంఖ్య పెరుగుతూనే వస్తోంది.

జీవనశైలి మారటంతో..

**రకరకాల జీవనశైలి అంశాలు నడుం నొప్పికి దారితీస్తున్నాయి.**

శారీరక శ్రమ తగ్గటం

ఊబకాయం

కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్లెట్లు, మొబైల్ ఫోన్లు చూస్తూ గంటల కొద్దీ ముందుకు వంగటం

భంగిమకు సరిపడిన కుర్చీలు, టేబుళ్ల వంటివి వాడకపోవటం

ఇలాంటివి పెద్దవారిలోనే కాదు, పిల్లల్లోనూ నడుం నొప్పికి కారణమవుతున్నాయి.

**మహిళలకు మరింత ముప్పు**

నడుం నొప్పి ముప్పు మహిళలకు ఎక్కువ. గర్భధారణ సమయంలో శరీరాన్ని నిటారుగా ఉంచుకునే క్రమంలో భంగిమ దెబ్బతింటుంది. హార్మోన్ల మార్పులు.. ముఖ్యంగా రిలాక్సిన్ అనే హార్మోన్ విడుదల కావటం వల్ల కండరాలు, కండర బంధనాలు బలహీన మవుతాయి. కాన్పు తర్వాత తగిన వ్యాయామాలు చేయకపోతే తాత్కాలికంగా మొదలైన నడుం నొప్పి క్రమంగా దీర్ఘకాల సమస్యగానూ మారుతుంది.

పెద్ద పెద్ద బరువులు ఎత్తే కార్మికులకూ నడుం దెబ్బతినే ప్రమాదముంది.

రోజూ వ్యాయామం చేయనివారు సూట్‌కేస్, నీళ్ల బకెట్ వంటి బరువులను హఠాత్తుగా ఎత్తటమూ నడుం నొప్పికి దారితీయొచ్చు. ఇలాంటి సమయాల్లో పడే ఒత్తిడిని తట్టుకోవటానికి శరీరం సిద్ధంగా లేకపోవటం వల్ల తీవ్రమైన నొప్పి పుడుతుంది.

**కారణాలేంటి?**

సరైన పద్ధతిలో బరువులు ఎత్తక పోవటం.

భంగిమ దెబ్బతినటం.

వయసుతో పాటు వెన్నెముక, పూసల మధ్య డిస్కులు అరగటం. ఫలితంగా వెన్నుపాము లేదా నాడుల మీద ఒత్తిడి పడుతుంది. చుట్టుపక్కల ఎముకలు, కండరాలు, కండర బంధనాల వంటివి నాడులను ఒత్తిడి గురి చేయటమూ కారణం కావొచ్చు. దీంతో కిందికి కాళ్లలోకీ నొప్పి (సయాటికా) విస్తరిస్తుంది.

మూత్రకోశ ఇన్‌ఫెక్షన్లు, కిడ్నీలో రాళ్లు కూడా నడుం నొప్పికి దారితీయొచ్చు.

**నివారణ మార్గముంది**

బరువును అదుపులో ఉంచుకోవాలి. ఎత్తు, బరువు నిష్పత్తి (బీఎంఐ) 25, అంతకన్నా తక్కువగా ఉండేలా చూసుకోవాలి.

క్రమం తప్పకుండా యోగాసనాలు లేదా కండరాలను సాగదీసే వ్యాయామాలు చేయాలి. ఇవి బరువును తగ్గించనప్పటికీ కదలికలు సాఫీగా సాగటానికి, భంగిమ సజావుగా, శరీరం స్థిరంగా ఉండటానికి తోడ్పడతాయి.

కడుపు, వీపు భాగంలోని కండరాలను బలోపేతం చేసే వ్యాయామాలు చేయాలి.

బరువులను సరైన పద్ధతిలో ఎత్తాలి. నడుమును తిన్నగా ఉంచుతూ.. మోకాళ్లను వంచి, చేతులతో వస్తువులను పట్టుకొని పైకి లేపాలి.

ఎత్తు మడమల చెప్పులు ధరించొద్దు. ఇవి భంగిమను దెబ్బతీస్తాయి.

సిగరెట్ల జోలికి వెళ్లొద్దు. పొగ తాగితే వెన్నెముక, కండరాలకు రక్త సరఫరా తగ్గుతుంది, దెబ్బతిన్న భాగాలు కోలుకోవటం నెమ్మదిస్తుంది.

**చికిత్స ఏంటి?**

నడుం నొప్పికి తొలిదశలో గృహ వైద్యం సమర్థంగా పనిచేస్తుంది. తగినంత విశ్రాంతి తీసుకోవటం, వేడితో కాపడం లేదా ఐస్ అద్దటం, క్యాప్‌సైసిన్ వంటి వాటితో కూడిన పూత మందులు, నెమ్మదిగా నడుమును సాగదీయటం, నొప్పి మందులు మేలు చేస్తాయి. అయితే జ్వరం, మొద్దుబారటం, సూదులతో పొడుస్తున్నట్టు అనిపించటం, కాళ్లలోకి నొప్పి పాకటం, కాళ్లు బలహీనం కావటం వంటి లక్షణాలుంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. శారీరక లక్షణాలను పరిశీలించి అవసరాన్ని బట్టి రక్త, ఎక్స్‌రే, సీటీ లేదా ఎంఆర్ఐ పరీక్షలు చేయిస్తారు. నాడుల ద్వారా విద్యుత్ సంకేతాలు ఎంత త్వరగా ప్రసరిస్తున్నాయో తెలిపే పరీక్ష కూడా చేయించొచ్చు. కొన్నిసార్లు పరీక్షల్లో ఎలాంటి కారణమూ బయటపడకపోవచ్చు. దీనికి చికిత్స చేయటం కష్టమవుతుంది కూడా. సాధారణంగా నొప్పి తగ్గించే, కండరాలను వదులు చేసే మందులు ఉపయోగపడతాయి. కొందరికి కొద్ది మోతాదులో కుంగుబాటు మందులూ అవసరమవ్వచ్చు. వీటితో ఉపశమనం కలగకపోతే చివరి మార్గంగా శస్త్రచికిత్స చేస్తారు.

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక
ఆదివారం | తెలంగాణ
14 సెప్టెంబర్ 2025
cknews@gmail.com

Follow:
@cknews

# తారక్ టాలెంట్ కు సందీప్ కరెక్ట్ డైరెక్టరా?



టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ కు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. తన టాలెంట్ తో వేరే లెవెల్ లో ఫేమ్ సంపాదించుకున్నారు. ఓ రేంజ్ లో వరల్డ్ వైడ్ గా గుర్తింపు సొంతం చేసుకున్నారు. వరుస హిట్స్ తో బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తున్నారు. అదే సమయంలో నాన్ స్టాప్ గా పాన్ ఇండియా చిత్రాల్లో నటిస్తూ బిజీగా గడుపుతున్నారు.అయితే వరుస హిట్స్ అందుకుంటున్నా కూడా జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ మాత్రం తమకు తెలియని లోటు ఇప్పుడు ఉండిపోతుందని చెబుతున్నారు. ముఖ్యంగా తమ అభిమాన హీరోల సినిమాల్లో డెప్త్ మిస్ అవుతోందని అంటున్నారు. అన్నీ కమర్షియల్ హిట్సేనని.. తారక్ టాలెంట్ ప్రూవ్ చేసుకోవడానికి సరైన చిత్రాలు కావని కామెంట్లు పెడుతున్నారు.ఒక విధంగా అది నిజమనే చెప్పాలి.. ఎందుకంటే ఆర్ఆర్ఆర్ సహా తారక్ నటించిన రీసెంట్ సినిమాలు కమర్షియల్ జోనర్ లోనే ఉన్నాయి. ఆయన పూర్తి నటనా సామర్థ్యాన్ని అన్వేషించడానికి కావాల్సినంత స్కోప్ అయితే లేదు. అందుకే ప్రేక్షకులకు, ఆడియన్స్ కు తారక్ మూవీస్ లో డెప్త్ మిస్ అయినట్లు అనిపిస్తుందని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు.అయితే ఇప్పుడు ఎన్టీఆర్ కు ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా లాంటి డైరెక్టర్ అవసరమని చెబుతున్నారు. వాస్తవానికి.. సందీప్ ఫిల్మ్ మేకింగ్ స్టైలే వేరు. సాధారణ వాణిజ్య సినిమాలకు మించిన అద్భుతమైన, చిరస్మరణీయమైన సన్నివేశాలు అందిస్తారు. తన స్పెషల్ డైరెక్షన్ టాలెంట్ తో బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుంటారు.


సవాల్ విసిరేలా సినిమాలు తీస్తారని అందరూ అంటుంటారు. ఆయన ఇప్పటికే విజయ్ దేవరకొండ, రణబీర్ కపూర్ లతో దాన్ని నిరూపించారు. ఇప్పుడు ఎన్టీఆర్ తో వర్క్ చేస్తే.. అద్భుతమని ఫ్యాన్స్ చెబుతున్నారు. కచ్చితంగా అసాధారణమైన కాంబినేషన్ అవుతుందని, నెవ్వర్ బిఫోర్ అనేలా అవుట్ పుట్ ఉంటుందని ఆశిస్తున్నారు.అయితే వంగా అద్భుతమైన క్లోజప్ షాట్ ల్లో దిట్ట. కాబట్టి ఇప్పుడు ఆయన శైలి.. తారక్ కు పెర్ఫెక్ట్ గా సెట్ అవుతుందని అంటున్నారు. ఎన్టీఆర్ ఎక్స్ ప్రెషన్స్ కింగ్ అన్న విషయం తెలిసిందే. కాబట్టి తారక్ టాలెంట్ గా సందీప్ రెడ్డి వంగా అవసరమని చెబుతున్నారు. ఆయనలో ఉన్న ప్రతిభ అంతా బయటకు వస్తుందని, వేరే లెవెల్ అవుట్ పుట్ కూడా అందుతుందని అంటున్నారు. మరి ఫ్యూచర్ లో సందీప్-తారక్ కాంబో సెట్ అవుతుందేమో చూడాలి.



**ఇంద్ర ప్రమోషన్స్‌లో మెహ్రీన్ పిర్జాదా తలపడింది**



**కయదు లోహర్ సింపుల్ ట్రెంచ్ కోట్ స్టైలింగ్‌లో క్లాసీగా కనిపిస్తున్నాడు**



## శ్రీలీల: రెడ్ కలర్ చీరలో ధమాకా లుక్

టాలీవుడ్‌లో తన సొగసైన నటనతో పాటు స్టైలిష్ లుక్స్‌తో అభిమానులను అలరిస్తున్న శ్రీలీల, తాజాగా రెడ్ కలర్ చీరలో చేసిన ఫొటోషూట్‌తో మరోసారి హైలైట్ అయ్యింది. సింపుల్ అండ్ క్యూట్ స్టైల్‌లో కనిపించిన ఈ లుక్‌ను ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయగా, నిమిషాల్లోనే లక్షల లైక్స్ దక్కించుకుంది. “నిశ్శబ్దంలో రాసిన కథ” అంటూ ఇచ్చిన క్యాప్షన్ ఆమె లుక్‌కి సరిపోయేలా ఉంది.ఎరుపు చీరలో శ్రీలీల కాన్ఫిడెన్స్, ఆమె అందాన్ని మరింత మెరుగు పరచింది. డిజైనర్ బ్లౌజ్, మినిమల్ మేకప్‌తో తీసుకున్న ఫొటోలు సొగసుతో పాటు గ్లామర్ టచ్‌ను చూపిస్తున్నాయి. స్మైల్‌తో ఇచ్చిన పోజులు, ఆమె ఫోటోషూట్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ లుక్‌కి నెటిజన్లు మంచి రెస్పాన్స్ ఇస్తూ, “లేడీ క్రష్ ఆఫ్ ది డే” అంటూ కామెంట్లు చేస్తున్నారు.శ్రీలీల కెరీర్ విషయానికి వస్తే, “పెళ్లిసందడి” సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన ఆమె, మొదటి నుంచే మంచి ఫాలోయింగ్ తెచ్చుకుంది. ఆ తర్వాత “ధమాకా”లో రవితేజ పక్కన నటించి బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. వరుసగా వచ్చిన “భగవంత్ కేశరి” వంటి సినిమాలు ఆమెను ప్రేక్షకులకు మరింత దగ్గర చేశాయి. ప్రస్తుతం పలు క్రేజీ ప్రాజెక్టుల్లో నటిస్తూ బిజీగా గడుపుతోంది.

ప్రత్యేకంగా చెప్పాలంటే, శ్రీలీలకు ఉన్న యాక్టింగ్ టాలెంట్‌తో పాటు ఆమె ఫ్యాషన్ సెన్స్ కూడా అభిమానులను బాగా ఆకట్టుకుంటోంది. ఆమె ఎంచుకునే డ్రెస్సులు, ఫొటోషూట్‌లలో చూపించే స్టైల్, గ్లామర్ టచ్ హైలెట్. ఈ కారణంగానే ఆమె ప్రతి అప్‌డేట్ ట్రెండింగ్ అవుతుంది. మొత్తంగా చూస్తే, శ్రీలీల తన కెరీర్ ప్రారంభ దశలోనే స్టార్ ఇమేజ్ సంపాదించుకుంది. సోషల్ మీడియాలోనూ అదే క్రేజ్‌ను కొనసాగిస్తూ, ప్రతి కొత్త లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.